కర్నూలు | నంద్యాల వార్త

29 సెప్టెంబర్ , 2023 శుక్రవారం పేజీలు 4

క్షేత్రస్థాయిలో ఈఓ అయా విభాగాలు పరిశీలన

శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్28, ప్రభాతవార్త శ్రీగిరిక్షేత్రంలో పరిపాలనాంశాలలో భాగంగా దేవస్థానం నూతన కార్యనిర్వహణాదికారి డి. పెద్దిరాజు గురువారంనాడు అయా విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈక్రమంలోనే సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్-గంగా సదన్-గౌరిసదన్, టూరిస్ట్ షేడ్లు, పలు కాటేజిలు, పెట్రోల్‌బంకు, దేస్థానా వైధ్యశాల మొదలైన వాటిని పరిశీలించి సంబందింత అదికారులతో వివారాలు అడిగితెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ వసతి సముదాయల వద్ద సలహాలు, మరియు సూచనల రిజిష్ట్రర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి విబాగాల వద్ద ఆలయ వేళలు, ఆర్జితసేవల వివరాలు తెలియజేసే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా పచ్చదనం నిర్వహణా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఈక్రమంలోనే వైధ్య శాలలో అందుబాటులో ఉండే పరికరాలు, దేవస్థానం అందిస్తున్న సేవల గురించి సిబ్బందిని వివరాలు అడిగితెలుసుకున్నారు. దేవస్థానం వైధ్యశాలలో భక్తులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహాణాదికారి రామకృష్ణ, పర్యవేక్షకులు హరిదాసు, ఈఈ మల్లికార్జునరెడ్డి, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

- ముగిసిన నైరుతి..
- ప్రారంభమైన నైరుతి తిరోగమనం..
- ఈసారి రైతులకు లబ్ది చేకూర్చని నైరుతి..
- ఆశించినంత వర్షం కురువక పోవడంతో నిరాశ పరిచిన నైరుతి..

నైరుతి.. అదోగతి..!

కోసిగి, ప్రభాతవార్త :

"నైరుతి రుతుపవనాల ప్రస్థానం ముగిసింది.. జూన్ మాసంలో ప్రారంభమైన నైరుతి రుతుపవనాల ప్రయాణం ముగిసినట్లు భారత వాతావరణ విభాగం పేర్కొంది.. ప్రస్తుతం నైరుతి ప్రయాణం ముగియడంతో తిరోగమనం ప్రారంభమైందని వాతావరణ శాఖ వెల్లడిం చింది.. నైరుతి తిరోగమనాన్ని ఈశాన్య రుతుపవనాలుగా పేర్కొంటారు.. ప్రస్తుతం ఈశాన్య రుతుపవనాల ప్రయాణం ప్రారంభమైంది.. వీటి ప్రభావం ఉభయ ర్రాష్రాల్లో పెద్దగా ఉండకపోవచ్చు.. అయితే తమిళనాడుకు ఉంటున్న ప్రభావంతో కాస్తా ఆంధ్రప్రదేశ్‌పై కూడా అడపాదడపా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలుపుతోంది..దీంతో ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రాంతాలలో వీటి ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు"..

• వివరాలు 2లో

జిల్లా నుంచి ర్రాష్ర ముఖ్యమంత్రికి వెళ్లే ఇంటెలిజెన్స్ నివేదికలు తారుమారు చేసేందుకు కర్నూలులో ఓ ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఇప్పటికే జిల్లా ఇంటెలిజెన్స్ విభాగంతో పాటు... జిల్లా నిఘా విభాగంలో కొవర్టులను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ ఎమ్మెల్యే ఇంటెలిజెన్స్ నివేదికలు తనకు అనుకూలంగా మార్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలపై చర్చ జరుగుతుంది. ఇంటెలిజెన్స్ నివేదికలు ఎన్నికల విషయంలో చాలా కీలకంగా ఉంటాయి. వాటి ఆధారంగా అధికార పార్టీలు రానున్న ఎన్నికలలో అభ్యర్థులను ఎంపిక చేయడం అందరికి తెలిసిన విషయమే. కొన్ని సార్లు ఎమ్మెల్యేలు సదరు నివేదికలను తారుమారు చేయగలిగితే ప్రభుత్వాలే కూలిపోతాయి. ఈ విషయం ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు విషయంలో రెండు పర్యాయాలు నిజమైంది. ఆయనపై అలిపిరి వద్ద దాడి జరిగితే ప్రజలలో సానుభూతి వచ్చిందని ఇప్పుడు ఎన్నికలకు వెళితే గెలుపు ఖాయమని అప్పటి నివేదికలు పేర్కొన్నాయి. తాజాగా 2019లోనూ నివేదికలు అనుకూలమనే నివేదించాయి. వాటిని ఆధారం చేసుకుని ఎన్నిలకు వెళ్లిన చంద్రబాబు ఓడిపోయాడు. అంతటి ప్రాముఖ్యం ఉన్న నివేదికలను తారుమారు చేసేందుకు ఒక ఎమ్మెల్యే ప్రయత్నింస్తుండటం హాట్ టాపిక్.

కర్నూలు జిల్లాలో మొదటి సారి ఎమ్మెల్యే అయిన ఆయన నానా దందాలు చేశాడు. అనుచరులతో ఇసుక మాఫియా నడిపించాడు. రియల్ మాఫియా నడిపించాడు. చివరకు మట్కా సామ్రాజ్యంలోనూ తన మార్కు చూపించాడు. అంతేగాక దీపావళి బాణసంచా అమ్ముకోవడంలోనూ ఆయన రూటే సపరేట్ అనిపించాడు. మొత్తానికి ఆయనపై ఒకటి రెండో కాదు, చాలా అభియోగాలే ఉన్నట్లున్నాయి. ఈ నేపథ్యంలో సదరు ఎమ్మెల్యే తనకు మళ్లీ పార్టీ సీటు ఇస్తారా లేదా అన్న అయోమయంలో ఉన్నాడు. అసలు జిల్లా నుంచి ముఖ్యమంత్రికి ఇంటెలిజెన్స్ వర్గాలు తనపై ఎలాంటి నివేదికలు పంపాయో అన్న ఆలోచన వచ్చింది. ఆ ఆలోచనతో ఆయన ఏం ఎత్తులు వేశాడో తెలియదు గానీ...

- మళ్లీ సీటు సంపాదించుకునేందుకు ఓ ఎమ్మెల్యే అక్రమ మార్గాలు
- ఇంటెలిజెన్స్ రిపోర్టు లిక్ చేసిన అధికారి..
- చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు
- సీఎంకు వెళ్లే నివేదికల మార్పుకు కుస్తీలు
- జిల్లా నిఘా విభాగంలో కోవర్టులు

కర్నూలు, ప్రభాతవార్త :



ఇంటెలిజెన్స్.. రిపోర్టు తారుమారు..!

• వివరాలు 2లో

డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే.. చంద్రబాబు అరెస్టు..

- నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్

కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని ధర్నాచౌక్‌లో జరిగిన రిలేనిరాహారదీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈసంద ర ్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్నాయని వాటన్నింటి నుంచి ప్రలజ దృష్టిని మరల్చేందుకు చంద్రబాబును అరెస్టు చేసినట్లు తెలుసో ్తందన్నారు. ఇప్పుడు బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీకి సంఘీభావం తెలిపేందుకు కూడ ప్రజలు భయపడుతున్నారు. అలాంటి వాతావరణం మన రాష్ట్రంలో ఉందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలు సరైన విధంగా స్పందించాలని చంద్రబాబును అరెస్టు చేస్తే పక్కారాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో కూడ అందోళనలు జరుగుతున్నాయంటే చంద్రబాబు నిజాయితీ తెలుసుకోవచ్చన్నారు. చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్ అయినందుకు ప్రజల నుండి మద్దతు లభిసో ్తందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కావాలంటే భవిష్యత్తులో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలి ్సన అవసరం ఉందన్నారు. ముందుగా ప్రజలంతా తమ ఓట్లు ఉన్నాయో లేదో చెక్‌చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, నేతలు వినోద్ చౌదరి, రాజ్‌కుమార్, రామాంజ నేయులు, చంద్రమోహన్, మోహన్, శ్రీదర్, ఏసు, రాజ్యలక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లోక కల్యాణం కొసం.. పల్లకీ ఉత్సవం

శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్28, ప్రభాతవార్త : బాద్రపదశుద్ద పౌర్ణమి శుక్రవారం 29వ తేది సాయంత్రం వరకు మాత్రమే ఉండడంతో గురువారం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారిసేవగా) జరిపించబడుతోంది. ఈ కార్య క్రమంలో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తు అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

భారీ మట్టి వినాయకుడి.. నిమజ్జనం..!

కర్నూలు నగరంలో గత నాలుగు సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వాహణ చేపడుతున్న 56అడుగుల భారీ మట్టి వినాయకుడు విశేష పూజలు అందుకుని IIవ రోజున తుంగభద్ర నదితీరంలో అగ్నిమాపకశాఖ సిబ్బందితో భారీ ఫైరింజన్లతో తుంగభద్ర నది నీటితో విగ్రహం ఉన్నచోటునే నిమజ్జన కార్యక్రమం చేయడం జరిగింది.వేదపండితుల మంత్రోచ్చారణలతో సాంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నగరంలో 56 అడుగుల గజరాజ వినాయకుడు విశేష పూజలు అందుకుని గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు,అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం శ్రీ లక్ష్మినరసింహస్వామి భక్తబృందం వారు నిర్వహించడం జరిగింది.

2లో

కర్నూలుకలెక్టరేట్, సెప్టెంబర్28, ప్రభాతవార్త: సాయంకాలం 4గంటల నుండి పూజా కార్యక్రమాలు, మహా మంగళహారతి నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి అతిథులుగా కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విజయమనోహరి, టీజీవీ గ్రూప్ సంస్థల అధినేత, టీడీపీ నాయకులు టీజీ భరత్, బీజేపీ నాయకులు హరీష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు, భజరంగదళ్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ మట్టి గణపతిని ప్రతిష్ఠించి కర్నూలు నగరానికి మంచి పేరు తెచ్చిన లక్ష్మినరసింహ వినాయక బృందాన్ని ప్రశంసించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ప్రతిఒక్కరు కూడా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.

జగన్ ముఖ్యమంత్రి రాష్ట్రానికి దరిద్రం..!

- అపద్దాల ఎమ్మెల్యే శిల్పా బహిరంగ చర్చకు రాగలవా?
- మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఫరూక్

నంద్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భాద్యతలు చేపట్టిననాటి నుంచి రాష్ట్రానికి దరిద్రం పట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి, మాజీ మంత్రి ఫరూక్, టిడిపి నాయకులు మాండ్ల శివానందరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం నంద్యాల తహాశీల్దార్‌కార్యాలయం ఎదురుగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడపై పెట్టిన అక్రమ కేసులపై చేపట్టిన 16వ రోజు నిరాహార దీక్షలకు మద్దతునిచ్చారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల నుంచి వస్తున్నమద్దతు చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టడాన్ని ప్రజలు సహించలేద న్నారు. ప్రజలు ఓటు అనే ఆయుదంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దే దింపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నంద్యాల ఎమె ్మల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి నంద్యాల అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. శిల్పా రవి సిగ్గులేకుండా అబద్దాలు చెబుతూ టిడిపి హయాంలో మంజూరు అయిన 90 శాతం పనులు పూర్తి అయిన వాటికి 10 శాతం పూర్తిచేసి మేం చేశామని ఇంట్లో కూర్చొని సోషల్ మీడియాలో ఇది అభివృద్ధి కాదా అంటూ పోస్టింగ్ పెట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు. బాబుపై పెట్టిన అక్రమ కేసులు మరింత ప్రజాభిమానం పొందిందని విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీక్షలో కూర్చన్న టిడిపి నాయకులకు, కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో నంద్యాల గోస్పాడు కన్వీనర్లు, గురునాథరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వర్‌రెడ్డి, పెద్ద కొట్టాల కొండారెడ్డి, వెన్నుపూస విశ్వేశ్వర్‌రెడ్డి, హరిబాబు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠంలో ఘనంగా అనంత చతుర్దశి వేడుకలు

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

మంత్రాలయం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో అనంత చతుర్దశి వేడుకలు గురువారంఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా వేకువజామునుండే స్వామివారికి సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పల్లకిసేవ, మంగళ హారతి తదితర పూజలు చేశారు. అనంతరం శ్రీమూలరాములకు ప్రత్యేక పూజజలు చేశారు. అనంతరం అనంత పద్మనాభ వ్రతం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పీఠాధిపతి హాజరైన భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. అనంత చతుర్దశి విశిష్టతను భక్తులకు పీఠాధిపతి తెలియజేశారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి అనుగ్రహం పొందారు. తరలివచ్చిన భక్తులకు పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి ఆధారాలు లేకుండ అరెస్టు చేయడం దుర్మార్గం..!

- తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని, సెప్టెంబరు 28, ప్రభాతవార్త స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా తెదేపా అధినేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. పట్టణంలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద 16వ రోజు నిరసన తెలిపి రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంఘీభావంగా గురువారం పద్మశాలి సోదరులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదన్నారు. ఎలాంటి ఆదారాలు లేకుండా 20రోజులుగా రాజమండ్రి జైలులో నిర్బంధించడం దారుణమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో 2లక్షల మంది యువతకు ఉపాధి కల్పించారని అదే వ్యవహారంలో తప్పుడు కేసు పెట్టి అ క్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు ప్రశ్నలకు సిఐడి సమాధానం చెప్పలేక పోతోందని, ఏపిలో ప్రశ్నిస్తే అరెస్టు చేసే పరిస్థితి నెలకొందన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబు కోసం ఎన్నిరోజులైనా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. దీక్షలో పద్మశాలి సోదరులు కోట రామాంజి, జక్కా వీరేష్, మేడం నాగరాజు, మంజు, చిలక రవి, శివశంకర్, కోట గోవిందు, సత్యనారాయణ, హరీష్‌లు కూర్చున్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు రామస్వామి, సాకరె మారుతిరావు, అప్పర్ భాష, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, రంగన్న, శ్రీనివాస్‌ఆచారి, అరెకల్ రామకృష్ణ, అయ్యన్న, మల్లికార్జున, సుబ్బు, జెసి బంగారయ్య, సైదుల్లా, రామకృష్ణ, శివప్ప, జగదీష్, బాలాజీ, వీరేష్, శ్రీనివాసగౌడ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిలిజెన్స్ రిపోర్టులు తారుమారు..?

(తరువాయి) ఆయనపై రాష్ట్ర అధికారులకు జిల్లా అధికారులు పంపిన నివేదిక తెలుసుకోగలిగారు. నివేదిక వివరాలు తెలిసిన ఆయన ఒక్కసారిగా బెంబేలెత్తిపోయాడు... ఇప్పటికే నియోజకవర్గంలో గుడ్ విల్ తగ్గింది.. నియోజకవర్గ పరిధిలో పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి.. చివరకు తన సామాజిక వర్గంలో కూడా వర్గాలు ఏర్పడ్డాయి.. పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు కార్యకర్తలు కూడా చాలామంది ఆయనను విడిచిపోయారు. వారందరూ అదే పార్టీకి చెందిన వేరు వేరు గ్రూపులలో స్థిరపడిపోయారు. అంతేగాక ఆయన చేసిన అక్రమాల కారణంగా ఓటర్లలో కూడా కొంత మేరకు వ్యతిరేకత ఉంది. ఈ మధ్యకాలంలో ఓ మహిళను పెద్ద మొత్తంలో మోసగించి డబ్బు తీసుకుని పూజలు చేయించే విషయంలో వివాదాల ఎదుర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. ఇలాంటి పరిస్థితులలో ఇంటెలిజెన్స్ అధికారులు తన పనితీరుపై నివేదిక పంపించారు ఏమిటి అని తల పట్టుకున్నాడు. చివరకు తనకు ఇంటెలిజెన్స్ నివేదికను లీక్ చేసిన అదే అధికారిని ఉపాయం అడిగినట్లు సమాచారం. "ఇలాంటి నివేదికలు తరచుగా పంపుతూ ఉంటారు... ఇకపై పంపే నివేదికలలో మంచిగా రాయించుకునే మార్గం చూసుకోవాలని సదరు లీకు వీరుడు ఎమ్మెల్యేకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో అసలు తనపై అలాంటి నివేదిక రాసిన అధికారులు ఎవరంటూ ఆరా తీసి వారిని పట్టుకున్నాడు. తన పట్ల ఇంత ఘోరమైన నివేదిక పంపించారు. నేనేం పాపం చేశాను అంటూ సదరు అధికారుల ముందు వాపోయాడు. ఎమ్మెల్యే చెప్పిన విషయాలను సదరు అధికారి ఉన్నతాధికారులకు తెలియజేశారు. దీంతో లీక్ చేసిన అధికారిని నిఘా వ్యవహారాల నుంచి తప్పించి డ్రైవర్ పని అప్పగించారు. అప్పటికి సదరు డ్రైవర్ పనిచేస్తున్న అధికారి ఇంకా తన స్వామి భక్తిని చాటుకుంటూ సమాచారం చేరవేస్తున్నట్లు ఆ ఎమ్మెల్యే పార్టీ కార్యాకర్తలు చెప్పుకుంటున్నారు.

ఇదిలా ఉండగా అసలు పోలీస్ శాఖ తన పట్ల... తన ప్రధాన అనుచరుల పట్ల ఎలాంటి నివేదికలు తయారు చేసింది అన్న కోణంలో జిల్లా నిఘా విభాగంపై కూడా ఎమ్మెల్యే దృష్టి సారించాడు. అక్కడ లీకు వీరులు లేకపోవడంతో... ఉపాయం ఆలోచించి తన సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తికి జిల్లా నిఘా విభాగంలో పోస్టింగ్ వేయించుకున్నాడు. ఇంకేముంది జిల్లా నిఘా విభాగంలో చీమ చిటుక్కుమన్నా సదరు ఎమ్మెల్యేకు సమాచారం అందినట్లే. మొత్తానికి సదరు ఎమ్మెల్యే 2024 ఎన్నికలలో సీటు దక్కించుకునేందుకు పడుతున్న పాట్లు ఆయనకు మరింత నష్టాన్ని తెస్తున్నాయన్న చర్చ కూడా జరుగుతుంది. పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగినంత మాత్రాన ఎవరు చూడటం లేదు అనుకోవడం ఎలాగో ఆయన చేస్తున్న ఈ వ్యవహారాలు అందరికీ తెలిసిపోతున్నాయి. ఈ విషయంపై ఇంటిలిజెన్స్ ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించే అవకాశం లేకపోలేదు. ఇలాంటి తింగరి పనులు చేసే బదులు ఎమ్మెల్యే స్థాయిలో మంచి పనులు చేసి... పార్టీ గౌరవం పెంచేలా వ్యవహరించి... ఇప్పటికే ప్రజల నుంచి బలవంతంగా లాక్కున్న స్థలాలను తిరిగి ఇచ్చేసి... అక్రమ వ్యవహారాల నుంచి తప్పుకుంటే సీటు వస్తుంది కదా అనే చర్చ కూడా జరుగుతుంది. కాగా పార్టీలో ఎవరిని పోగొట్టుకునే పరిస్థితి లేదు కావున ఎమ్మెల్యే సీటు రాని నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని ఆ పార్టీ పెద్ద ఇప్పటికే ప్రకటించాడు. అయితే ఎమ్మెల్యే సీటు ఇవ్వని పరిస్థితుల్లో సముచిత స్థానం కల్పిస్తామన్న మాట ఏమో కానీ... ఈ ఎమ్మెల్యేకు మాత్రం ఇప్పుడే రాష్ట్ర స్థాయి కమిటీలో స్థానం కల్పించారు. అంటే ఎమ్మెల్యే సీటు ఉన్నట్టా లేనట్టా... ప్రస్తుతం ఇచ్చిన సముచిత స్థానం బుజ్జగింపేనా... అసలు ఈ ఎమ్మెల్యే ఒకసారి ఎమ్మెల్యే గానే మిగిలిపోతాడా... అని ఆ పార్టీలోనే ప్రత్యర్థి వర్గాలు బహిరంగంగా కామెంట్ చేస్తున్నాయి.

భారీ మట్టి వినాయకుడి నిమజ్జనం

(తరువాయి) ఈ భారీ వినాయకుడి ఆశీస్సులతో కర్నూలు ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించారు. కర్నూలు నగరం మతసామరస్యానికి ప్రతీక అని హిందు, క్రిస్టియన్, మైనార్టీ అనే బేధభావం లేకుండా ఏ పండుగ వచ్చినా ఆ పండుగ మాదేనని అన్ని మతాల వారు జరపడం ఎంతో శుభసూచికమని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ఖాన్ తెలిపారు.

భారీ ధర పలికిన హుండీ మరియు లడ్డూ వేలం : 56 అడుగుల మట్టి వినాయకుడి వద్ద ఉన్న 180కేజీల లడ్డూను భరత్సిద్దూ అనే ఉద్యోగి రూ.1.21లక్షలకు వేలంపాటలో పోటీపడి గెలుపొందారు. అలాగే హుండీ వేలంలో గాజుల లావణ్య రూ.1.35లక్షలకు వేలంలో పాల్గొని హుండీని పొందడం జరిగింది. ఈ సందర్భంగా లడ్డూ మరియు హుండీ వేలంపాటలో గెలిచిన వారిని నాయకులు అభినందించారు. వినాయక భక్తబృందం ప్రతినిధి కల్యాణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలతో ఈ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని అయితే ప్రజల సహకారం చూసిన తరువాత ఆ కష్టమనేదది మరిచిపోయి మాకు ఎంతో ఆనందంగా ఉందని ప్రజలు మరియు భక్తుల సహకారం ఇలానే ఉంటే భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.

నైరుతి.. అదోగతి..!

(తరువాయి) జూన్ మొదటి వారంలో దేశంలోకి ప్రవేశించాల్సిన నైరుతి రుతుపవనాలు ఈసారి పది రోజుల ఆలస్యంగా ప్రవేశించాయి. బంగాళఖాతం, హిందు మహాసముద్రం, అరేబియా సముద్రం మీదుగా నైరుతి రుతుపవనాల దేశంలోకి ప్రవేశిస్తాయి.. మొదటగా అండమాన్ నికోబార్ దీవులను తాకి ఆ తరువాత కేరళ రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయి.. రాష్ట్రంలోకి కూడా నైరుతి రుతుపవనాలు సకాలంలో ప్రవేశించలేదు.. దీంతో పది రోజులు ఆలస్యంగా వాటి ప్రభావం కనిపించింది.. జూన్ మాసం మూడో వారంలో వర్షాలు ప్రారంభమయ్యాయి.. ఆ తరువాత బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో నైరుతి మరింత బలపడింది.. జూన్ చివరి వారం నుంచి జూలై చివరి వరకు వర్షాలు కురిసాయి.. కాగా ఆగస్టులో ఆశించినంత స్థాయిలో నైరుతి రుతుపవనాలు ప్రభావం చూపించలేకపోయాయి.. ఈ మాసం అసాంతం వర్షాభావ పరిస్థితి కనిపించింది.. ప్రస్తుత సెప్టెంబరు మాసంలో మొదటి నుంచి అక్కడక్కడ భారీ వర్షాలు కురిసాయి.. ముఖ్యంగా విస్తారంగా వర్షాలు లేకపోయినా పలుచోట్ల భారీ వర్షాలు ముంచెత్తాయి.. ప్రస్తుత మాసం చివరి దశలో వర్షాలు ఆశించినంతగా లేకపోవడంతో రైతుకు నిరాశే మిగిలిందని చెప్పవచ్చు..ఇక కేరళ నుంచి ప్రారంభమైన నైరుతీ రుతుపవనాల ప్రయాణం మన రాష్ట్రం మీదుగా రాజస్థాన్ వరకు వెళ్లాయి.. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంను రెండు రోజుల క్రితం ప్రారంభమైందని వాతావరణ విభాగం పేర్కొంది. నైరుతి రుతుపవనాల ఆధారంగా దేశంలో ఖరీఫ్ సీజన్ ఆధారపడి ఉన్న విషయం తెలిసిందే.. దేశ ఆర్థిక వ్యవస్థపై నైరుతి ప్రభావం చాలా అధికంగా ఉంటుంది.. అయితే నైరుతి రుతుపవనాలు సీజన్లో రైతుకు ప్రయోజనకరమైన వర్షం కురువకపోవడంతో వేసిన పంటలను తొలగించడం జరిగింది.. అయితే ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబందించి నంద్యాల ప్రాంతంలో అధిక వర్షాలు కురిసాయి.. కానీ జిల్లాకు పశ్చిమ ప్రాంతాలలో సరైన వర్షాలు కురువక పోవడంతో రైతులు పంటలు వేసుకునేందుకు ముందుకు రాలేకపోయారు.. దీనికి తోడు తుంగభద్ర నదిలో కూడా నీరు లేకపోవడంతో పలు రిజర్వాయర్లను నీటితో నింపులేకపోయారు.. రైతుకు అవసరమైన సమయంలో నీరు అందకపోవడంతో వేసిన ఆరుతడి పంటలను తొలగించే పనిలో ఉన్నాడు..కానీ ప్రస్తుతం ఖరీఫ్ను నమ్ముకున్న రైతులు వాటిపై ఆశ వదులుకుని తాత్కలిక పంటల వైపు మొగ్గు చూపుతున్నారు.. ఈసారి నైరుతి మాత్రం రైతులకు అదోగతిగా మారిందని చెప్పవచ్చు..

రైతు సంఘం జిల్లా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

బండిఆత్మకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః రైతు సంఘం జిల్లా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయ ప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్యలు అన్నారు. మండలంలోని పార్నపల్లె గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఈనెల 30న రైతుసంఘం జిల్లా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. రైతులందరు ఈకార్యక్రమానికి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ ప్రభుత్వ పథకాలు రైతాంగ సమస్యలపై ఈశిక్షణ కార్యక్రమంలో చర్చిస్తామని రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని మొదటి రోజు రైతు ఉద్యమచరిత్ర గురించి, రెండవ రోజు ప్రభుత్వ పథకాల అమలుతీరుపై వివరిస్తామన్నారు. మండలంలోని రైతులు రైతు నాయకులు, గ్రామ ప్రజలు ఈశిక్షణ తరగతులకు హాజరయి జయప్రదం చేయాలని సూచించారు.

వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేత

ఆదోనిటౌన్, సెప్టెంబర్28, ప్రభాతవార్త ;

ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మిత్ర ఎంటర్ ప్రైజెస్ షాపులో బుధవారం వృద్ధులకు 250 కేజీల బియ్యం, 20 కేజీల కందిబేడలు, 30 నూనె ప్యాకెట్లు అందజేశారు. వివేకానంద సంస్థ సహాయకులు చేతులమీదుగా పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జితేంద్ర గారి తల్లి పార్వతమ్మ జ్ఞాపకార ంగా ఈ వితరణ చేపట్టడం జరిగిందని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు ప్రతిసారి ఏదోవిధంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. అంతేగాకుండా తమ సంస్థ సామాజికసేవలో ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లలిత, లక్ష్మిదేవి, బసవరాజ్, రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఓంప్రకాష్, వివేకానంద సంస్థ తరపున ప్రకాష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పై రోడ్డెక్కి నిలదీస్తే సంకెళ్లా

– టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి

బేతంచెర్ల, సెప్టెంబర్28, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై రోడ్డెక్కి సైకో జగన్ ప్రభుత్వాన్ని నిలదీస్తే సంకెళ్లు వేయడం ఏమిటని పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అన్నారు. గురువారం పట్టణంలోని బోయపేట నందు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ను నిరసిస్తూ బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కాలనీలోని మహిళలు, టీడీపీ నాయకులు బాబు అక్రమ అరెస్ట్ను ఖండిస్తూ నినాదాలు చేశారు. సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్షావలి చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పై ప్రశ్నిస్తే జైలులో పెట్టడం ఏమిటని ఆయన అన్నారు. అలాగే ప్రజా సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకేనా టీడీపీ అధినేతను జైలులో ఉంచారని ఆయన అన్నారు. అతి త్వరలోనే ప్రభుత్వానికి బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఎలాంతి మచ్చలేకుండా తమ నాయకుడు అక్రమ కేసు నుండి బయటపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మలిపెద్ది నాగేశ్వరరెడ్డి, రామ్మూర్తి, నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు లోకేశ్ గౌడ్, బజారు, కానాల అంజి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయండి

తుగ్గలి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామ పంచాయతీలో ఈ నెల 30న జరుగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు జిట్టా నాగేష్, సచివాలయ మండల అధ్యక్షుడు హనుమంతులు కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ హాజరవుతున్నారన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అనాధజీవితానికి... ఆదర్శం.. మోటర్ షఫివుల్లా

: హోమియోపతి వైద్యుడు జోష్బాబుకు సేవలు
: పోలీసుశాఖలో తన తండ్రి 30 సంవత్సరాలుగా విధి నిర్వహణ
: ఎవరులేని ఒంటరి జీవితంతో గడుపుతున్న వైద్యుడు
: శరీరంలో పురుగులు పడి చిరిగిన బట్టలతో జీవితం
: మానవత్వ దృపదంతో ముందుకు వచ్చిన సామాజికవేత
: ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపులు

ఆత్మకూరు సెప్టెంబర్28, ప్రభాతవార్త: అందరిని వదలివేసి తల్లిదండ్రులను సర్వం కోల్పోయిన ఆనాధ జీవితానికి అండగా ఎవరు నిలువకలేక పోయారు. జన్మించిన ఊరును వదలలేక తన తండ్రి కరువుల జాన్ పోలీసుశాఖలో 35 సంవత్సరాలుగా ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో విదులు నిర్వహించారు. కొత్తపేటలో జీవితాని గడిపిన జోష్బాబు ఆనాధ జీవితాని కొనసాగిస్తున్న విషయాన్ని గమనించిన పట్టణానికి చెందిన సామాజిక వేత మోటర్ షఫివుల్లా మానవత దృపదంతో హోమియోపతి వైద్యుడు జోష్బాబుకు సేవలు అందించేందుకు మొక్కవోని దీక్షతో ముందుకు వచ్చారు. ప్రజలు కళ్లముందరనే చిరిగిన బట్టలు, ఆనారోగ్యంతో భాపడుతూ శరీరంలో పుండ్లు అయి పురుగులు పడి జీవితాని గడుపుతున్న జోష్బాబుకు నేను ఉన్నాను అంటూ భరోసా కల్ పించిన మోటర షఫివుల్లా వెంటనే మెరుగైన వైద్యసేవలు అందించి నూతన వస్త్రాలు ధరించి జోష్బాబుకు ఉన్న జుట్టు అంతటిని తొలగించి కాలికి అయిన గాయాని మానిపోయో విదంగా సేవలు అందించారు. మంగళవారం పట్టణంలోని కొత్తపేట సమీపంలో పెద్దమసీదు దగ్గర జోష్బాబు హోమియోపతి వైద్యుడు తన ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు కొంత మంది మీడియా మిత్రులను తీసుకోని వెళ్లారు. ఒక్కప్పుడు జోష్బాబు ఆత్మకూరు పట్టణంలో ఎంతో మందికి హోమియోపతి వైద్యసేవలు అందించిన వైద్యుడుకు చివరికి ఎవరు లేని ఒంటరి జీవితాని కొనిసాగించే విదంగా ఉన్నారు. 60ఏళ్లు దాటిన జోష్బాబుకు ఎవరి అండదండలు లేకపోవడంతో ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ సహాయం కోసం తన జోబులేనే రేషన్ కార్డు, ఆదార్కార్డు అని అందుబాటులో ఉంచుకోని సహాయం చేసే వారే కోసం ఎదురుచూస్తున్నారు. సమాజంలో ఎవరులేని పేదవారికి సహాయం చేసిన్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపు వస్తుంది. వేపచెట్టు క్రింద ఒంటరి జీవితాని గడుపుతున్న జోష్బాబుకు మానవత దృపదంతో పలువురు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సామాజిక వేత్త మోటర్ షఫివుల్లా పేర్కొన్నారు.

ఘనంగా విట్టా రమేషయ్య 62వ జన్మదిన వేడుకలు..

ఆదోని, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త విట్టా రమేష్ 62వ జన్మదిన వేడుకలు గురువారం అభిమానులు, నాయకులు, పారిశ్రామిక వేత్తలు, కార్యకర్తల మద్య ఘనంగా జరిపారు. ఈ మేరకు ఓ అభిమాని వారిపై తను సొంతంగా రాసిన గానంతో రాయలేలిన రతనాలసీమలో రమేష్ అయ్య పుట్టినారు..పుడమిలో అందాల చంద్రుడాయన..విట్టా భీమయ్య, సరోజమ్మల గారాల పుత్రుడు..దినదినాభివృద్ధి చెంది నిశ్శబ్ద సేవకులుగా మెలిగి ఇంతింత్తై వటుడింతై మనముందు నిలిచారనే పాటకు రమేషయ్య అభిమానులు చప్పట్లతో సందడి చేశారు. పలువురు నాయకులు, పారిశ్రామిక పెద్దలు శాలువా, పూలబొకే, పూలమాలతో పార్టీలకతీతంగా సత్కరించి రమేషయ్యపై తమకున్న అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, విపక్ష నాయకులు, స్వచ్ఛంధ సేవ సభ్యులు విరివిరిగా పాల్గొన్నారు.

హిందూ,ముస్లింలు భారతదేశ ఐక్యత చాటాలి

ఆదోని రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త

హిందూ, ముస్లింలు ఐక్యమత్యంతో ఉండి భారతదేశ ఐక్యత చాటాలని వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఎన్ ఇస్మాయిల్ అన్నారు. గురువారం పట్టణంలో మిలాదున్ నబీ పండుగ ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఇమామ్ కాశీం మస్జీద్తో పాటు ఆయా మసీదులలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజున మిలాదున్ నబీ పండుగను ఘనంగా నిర్వహిస్తారన్నారు. ప్రతిఒక్కరు తమకు ఉన్నంతలో పేదప్రజలకు సేవ చేయాలన్నారు. అలాగే హిందూ, ముస్లింలు పండుగలు ప్రశాంతంగా సోదరభావంతో కలిసిమెలిసి అన్నదమ్ముల మాదిరిగా చేసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇర్ఫాన్, వైసిపి మైనార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం

– ఈనెల 30న కలెక్టరేట్ ఎదురుగా ధర్నా

నంద్యాల విద్య, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః పాఠశాల విద్యారంగానికి గొడ్డలిపెట్టుగా ఉన్న జిఓనం.117ను రద్దుచేయాలని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30వ తేదిన కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి. జిల్లా ప్రధానకార్యదర్శి శివయ్యలు తెలిపారు. 3,4,5 తరగతుల విలీనం పేరుతో ప్రాథమిక పాఠశాల వ్యవస్థను విధ్వసం చేశారన్నారు. రాష్ట్రంలో 12,500 పాఠశాలలు ఏకోపాధ్యాయపాఠశాలలుగా మారాయన్నారు. ఉపాధ్యాయులకు ఎంఇఒలకు జూన్, జూలై, ఆగష్టు నెల జీతాలు పెండింగ్ లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఏపీజిఎల్ఐ రుణాలు వెంటనే చెల్లించాలన్నారు. సరెండర్ లీవ్ పైసలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాలల కరెంటు బిల్లులు ఎక్కువ వస్తున్నందున బిల్లులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని పేర్కొన్నారు. కెజిబివి, ఎయిడెడ్, మున్సిపల్, మోడల్ స్కూల్స్లో ఉన్న ఉపాధ్యాయసమస్యలతో పాటు అన్ని సమస్యల పరిష్కారానికి ఈనెల 30న ధర్నాను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగనాయకులు, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, పుల్లయ్య, దస్తగిరి బాష, మహమ్మద్ హనిఫ్, శ్రీనిరాములు, తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించాలి

పత్తికొండ, సెప్టెంబర్28, ప్రభాతవార్త: కరూ ్నలు జిల్లాలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని మాజీ సింగిల్విండో డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు సంఘం కార్యదర్శి లింగం విజయ్మోహన్రెడ్డి ప్రభుత్వాన్ని గురువారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయ చర్యలు చేపట్టాలని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని, వర్షాలు సరిగా కురవక వేసిన పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని వర్షాభావ పరిస్థితుల వల్ల వేసిన పంటలు చేతిక రాక రైతులు నష్టపోయారన్నారు. కర్నూలు జిల్లాలో ఉన్న మండలాలన్నింటిని కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. జిల్లాల్లోని అన్ని మండలాల్లో తీవ్రంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయ న్నారు. పత్తి, వేరుశనగ, ఆముదం, ఉల్లి పంటలకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని, లక్షలు రైతులు సాగుకు ఖర్చు చేశారన్నారు. ఈ వర్షాభావ పరిస్థితుల వల్ల పెట్టుబడి డబ్బులు కూడా నష్టపోయార న్నారు. కావునా జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. వ్యవసాయాధి కారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు రైతుల పట్ల నిర్లక్ష్ యం వహిస్తే రాబోయే రోజుల్లో రైతులు ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

భగత్సింగ్ను విద్యార్థిలోకం ఆదర్శంగా తీసుకోవాలి

వెల్దుర్తి, సెప్టెంబర్28, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవవీరుడు సర్దార్ భగత్సింగ్ను విద్యార్థిలోకం ఆదర్శంగా తీసుకోవాలి అని సిపిఐ మండల కార్యదర్శి క్రిష్ణ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ బాలుర వసతిగృహంలో గురువారం ఆయన ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులతో కలిసి భగత్సింగ్ 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రిటిష్ వారిని గడగడలాడించి వారిచేతిలో ప్రాణాలర్పించి అమరుడయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్యాం, సుధీర్నాయుడు, సిపిఐ నాయకులు యల్లప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా అభ్యుదయానికి ఆధ్యుడు

పత్తికొండ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త

గుర్రం జాషువా అభ్యుదయానికి ఆధ్యుడు అని అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక శాంతి టాలెంట్ స్కూల్లో అరసం ఆద్వర్యంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి అధ్యక్షతన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అభ్యుదయ కవిత్వానికి ఆధ్యుడన్నారు. జాషువా సృష్ి ంచిన సాహిత్యంలో సృశించని అంశం లేదన్నారు. ఆధునిక కవులు, రచయితలకు ఆదర్శ ప్రాయుడు మార్గ దర్శకుడు గుర్రం జాషువా అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రహంతుల్లా, హమీద్, విజయ భాంతి, మహబూబీ, ఈశ్వరి, శాంతి, షమీం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఆదోని రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త

మండలంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సి నాగరాజు, యుటిఎఫ్ నాయకులు టి గాదిలింగప్పలు డిమాండ్ చేశారు. గురువారం ఎస్టియు, యుటిఎఫ్ ఆద్వర్యంలో నాయకులు మండల విద్యాశాఖాధికారిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్మెంట్పై చేసిన ఉపాధ్యాయులకు రూ.2500లు గౌరవ వేతనం బిల్లు వెంటనే పెట్టాలన్నారు. సరెండర్ లీవ్స్ను నగదుగా మార్చుకోవడానికి అర్జీ పెట్టుకున్న ఉపాధ్యాయులకు వెంటనే సరెండర్ లీవ్స్ బిల్లు పెట్టాలని, నెలనెలా జీతం బిల్లు సకాలంలో పెట్టాలని, ఉపాధ్యాయులందరికి ఎస్ఆర్లు అప్డేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు, యుటిఎఫ్ నాయకులు ఎంసి సుంకన్న, బి గోపాల్, బి మహదేవప్ప, ఓ రంగప్ప, కె లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ఈ తాండ్రపాడులో బాబుతో నేను కార్యక్రమం

కర్నూలు రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఈ తాండ్రపాడు గ్రామంలో బాబుతో నేను అనే కార్యక్రమంలో భాగంగా గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం సయ్యద్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి 9261292612నంబర్కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై నంబర్కు మిస్డ్ కాల్ ద్వారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఈ తాండ్రపాడు గ్రామంలోని ప్రజలందరు బాబుతో మనము అనే నినాదం చేస్తూ పాల్గొనాలన్నారు. అందులో భాగంగా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 41వ బూత్ ఇంచార్జ్ దేవరత్నం, 44వ బూత్ ఇంచార్జ్ వెంకటరాముడు, దుబ్బ నాగన్న, తిరుమలేష్, రామకృష్ణ, మండల బిసి సెల్ నాయకులు వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ సెల్ నాయకులు సిద్దయ్య పాల్గొన్నారు.

వైసిపి ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబును ఏమీ చేయలేరు

– టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి

మంత్రాలయం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వం టిడిపి అధినేత చంద్రబాబుపై ఎ

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, సెప్టెంబర్28, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణం కొండపేటకు చెందిన 18వ వార్డు వలంటీర్ గట్టు మధుశేఖర్ ఎస్సార్సీసీ కాలువలో పడి మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం సాయంకాలం మృతుని స్వగృహానికి వెళ్లి మధుశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి మీకు నేను ఉన్నాను ధైర్యంగా ఉండండి ఏ సహాయం కావాలన్నా నేను చేస్తాను మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నాకు చెప్పండని మనోధైర్యాన్ని మరియు భరోసాను కల్పిస్తూ ఎమ్మెల్యే ఓదార్చడం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నప్పటికి మధుశేఖర్ కాలువలో పడిన విషయం తెలిసిన వెంటనే స్థానిక అధికారులతో ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ కాలువలో నీటి ప్రవాహాన్ని తగ్గించి మధుశేఖర్ ఆచూకి కనుగొనాలని పోలీసులను ఆదేశించడం జరిగిందని 17,18 వార్డు బూత్ కన్వీనర్ చిలకన్నగారి శ్రీరాములు తెలిపారు. ఎమ్మెలే్య వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

గోనెగండ్ల సెప్టెంబరు 28 ప్రభాతవార్త : ప్రపంచ శాంతి కోసం జన్మించిన ఇస్లాం మత స్థాపకులు మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ముస్లీంలు మిలాద్ ఉన్ నబి పండుగాను ఘనంగా జరుపుకున్నారు. అలాగే మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పండుగాను ఘనంగా నిర్వహించారు. గోనెగండ్లలో పెద్ద మసీద్ దగ్గర నుంచి పూర వీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మమమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా నిర్వహించే పండుగ మిలాద్ ఉన్న నబి పండుగ ఈయన పుట్టక 50 రోజుల ముందు దుష్టశక్తులు తన తల్లి అమీనపై దాడి చేసేందుకు ప్రయత్నించగా అల్లాహ్ అనుగ్రహంతో దుష్టశక్తులను నాశనం చేశారని. డాక్టర్ మహబుబ్ బాషా, ముల్లా ఉస్సేన్‌సాహెబ్, రిటైర్డ్ ఎస్ఐ షరీఫ్. షఫీ, మన్సూర్, తెలిపారు. అనంతరం గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపంణీ చేశారు. అలాగే గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డిను మత పెద్దలు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. మహమ్మద్, బాషా, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కోవెలకుంట్ల సీఐ

బనగానపల్లె, సెప్టెంబర్28, ప్రభాతవార్త: కోవెలకుంట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామానుజులు గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ మేరకు ఎమ్మెలే్యకు పుష్పగుచ్ఛం అందిం చి శాలువతో సత్కరి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించా లని, కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడాలని, అ సాం ఘిక కార్యకలాపాలను నివారించాలని ఆయన సీఐకు సూచించారు.

కులగణన సాహసోపేతమైన నిర్ణయం

– వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ

ఆదోనిటౌన్, సెప్టెంబర్28, ప్రభాతవార్త ; ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులగణన చేపట్టేలా చర్యలు తీసుకోవడం సాహసోపేత నిర్ణయమని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ శ్రీకృష్ణ కమిటీ కులగణనతో పాటుగా రాష్ట్రంలో వివిధ అంశాలపైన అధ్యయనం చేసి రూపొందించిన నివేదికను బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రంలో జనాభాపరంగా అధిక సంఖ్యలో ఉండి అగణగారిన అగ్రవర్ణ పేదలకు కులగణన చేయడం వల్ల రాజకీయ పార్టీల దృష్టిలో పెనుమార్పులు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. కులగణన జరగక దాదాపుగా వంద సంవత్సరాలు పైబడిందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా అగ్రవర్ణాలు వెనకబడి ఉనికిని కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఇలాంటి సమయంలో సమర్థవంతమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరైన నిర్ణయం తీసుకుని శ్రీకృష్ణ కమిటీ నివేదికను అమలు చేయాలన్న సంకల్పం చేసుకుని రాష్ట్రంలో అగ్రవర్ణ పేదరిక నిర్మూలనకు మరో ముందడుగు వేశారన్నారు. తద్వారా రాజకీయ, ఆర్థిక, సామాజికంగా, విద్య, వైద్యం వంటి వివిధ ప్రాధాన్యత అంశాల్లో అగ్రవర్ణ పేదలకు సంపూర్ణ న్యాయం జరగబోతోందని సంతోషం వ్యక్తం చేశారు.

వెల్దుర్తి మండలంలో ఘనంగా మిలాదున్నబి వేడుకలు

వెల్దుర్తి, సెప్టెంబర్28, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలో గురువారం ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా చేసుకునే పండుగ (మిలాదున్నబి) వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని సిహెచ్‌సి వైద్యశాలలో ముస్లిం మైనారిటీ మండల కన్వీనర్, పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్. ఆరిఫ్ ఆధ్వర్యంలో ముస్లిం మతపెద్దలు, ముస్లిం సోదరులు రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్. బాలచంద్రారెడ్డి, డాక్టర్. రంగస్వామి చేతుల మీదుగా ఆరిఫ్, ముస్లిం సోదరులతో కలిసి పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మిలాదున్నబి పండుగ సందర్భంగా దానధర్మాలతో పాటు మజీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా మ్మద్ ప్రవక్త జీవితం అత్యంత పవిత్రమైనదన్నారు. సర్వమానవాళికి స్ఫూర్తిదాయకం అన్నారు. ముస్లిం మతపెద్దలు సయ్యద్ తాజుద్దీన్ ఖాద్రి, ముస్లిం మైనారిటీ నాయకులు చికెన్‌మౌలాలి, ఈదురుబాష, మహాబూబ్‌హుస్సేన్, న్యాయవాది షేక్షావలి, ఆర్ఎంపి వైద్యులు షేక్షావలి, డాక్టర్. దస్తగిరి సాహెబ్, సుల్తాన్, మగ్బుల్ ,హసన్‌బాష, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వప్రవక్త ప్రవచనాలు సర్వమానవాళి జీవన శైలికి హితోపదేశాలు...

కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 28, ప్రభాత వార్తః విశ్వప్రవక్త ప్రవచనాలు సర్వమానవాళి జీవన శైలికి హితోపదేశాలని పేర్కొన్నారు. కర్నూలు కాంగ్రెస్ పార్టీ తరుపున గురువారం కర్నూలు నగరంలో జాసేన్ ఈద్ మిలాద్ ఉన్ నబి జూలూస్ సందర ్భంగా జూలూస్‌లో పాల్గొన్న వారికి, కర్నూలు ప్రజలకు ఖర్జురా పండ్లు, మినరల్‌వాటర్ ప్యాకెట్లు పంపిణి చేయడం జరిగింది. కర్నూలు 4వ వార్డు జుబేర్ యూత్ వారి చేత పెట్టిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

సామాజిక చైతన్యం జాషువా కవిత్వం - 128వ జయంతి

నంద్యాల విద్య, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః సామాజిక చైతన్యం కోసం అక్షరాస్త్రాలు సంధించిన అభ్యుదయ కవి గుర్రం జాషువా అని సాయితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓస్‌లో మానవతావాది జాషువా అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సులో చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎన్‌జిఓ సంఘం జిల్లా అధ ్యక్ష ప్రధాన కార్యదర్శ ్లు మణిశేఖర్‌రెడ్డి, వుశేన్‌రెడ్డి, లింగస్వామి, ఎంఇఓ రామసుబ ్బయ్య, సాయితీస్రవంతి కార్యదర్శి మాదాల శ్రీనివాసులు, తెలుగు పండింట్ అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, కవులు నీలకంఠమాచారి, మాబాష, ప్రసాద్, రఫీలు పాల్గొన్నారు. తమ కవితాగళాలతో ఘననివాళ్లు అర్పించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ జాషివా యొక్క కవిసాయిత్యాన్ని వివరించి సమ సమాజ నిర్మాణానికి దోహదపడిందన్నారు. పద్యపఠన పోటీల్లో విజేతలుగా నిలిచిన బాల అకాడమి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. జాషువా కవిత్వంలో ప్రతి అక్షరం మానవతావాదాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. జాషువా కవిత్వం వర్ణ, వర్గ వివక్షతను చీల్చి చెండాలి సమాజ నిర్మాణానికి దోహదపడిందన్నారు. కార్యక్రమంలో కవులను సన్మానించారు.

విశ్వ నరుడు జాషువా...

- తన అనుభవంలో నుంచి పుట్టినదే జాషువా సాహిత్యం

- ఘనంగా గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలు

ఆదోనిలీగల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త ; కులమతాల పంజరంలో చిక్కుకొనిన నేను విశ్వనరుడని చాటి చెప్పిన గుర్రం జాషువా నిజమైన మానవతా వాది అని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు ఆవుల బసప్ప అన్నారు. స్థానిక ఆది భారతీయ సామాజిక సేవా సమితి కార్యాలయంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో గుర్రం జాషువా 129వ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుమ్మల భాస్కర్ మాట్లాడుతూ అట్టడుగువర్గాల నుంచి అవమానాల నుంచి ఎదిగి సమాజానికి మేలు చేసే సాహిత్యాన్ని సృజించిన సాహిత్యకారుడు జాషువా అని అన్నారు. ఉపాధ్యాయులు అమలనాథన్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనలో వర్తమాన కవులకు మార్గదర్శి జాషువా అని కొనియాడారు. కళాకారుడు నల్లారెడ్డి గుర్రంజాషువా రాసిన కాటశీను పద్యాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తహసీల్దార్ షేక్షావలి, సక్కిరి భాస్కర్, నెట్టేకంటయ్య, తిప్పన్న, కేసన్న, నరసప్ప, స్వయంప్రభ, సుబ్బన్న, మహాదేవప్ప తదితరులు పాల్గొన్నారు.

– గుర్రం జాషువా సేవలు మరువలేనివి : తన అనుభవంలో నుంచి పుట్టినదే జాషువా సాహిత్యం అని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా అధ్యక్షులు కె.ప్రహ్లాద్ అధ్యక్షతన కిడ్జీస్ ఉన్నత పాఠశాలలో జరిగిన గుర్రం జాషువా జయంతి సభలో వక్తలు ఆవుల బసప్ప, కేసీ మల్లికార్జున, నల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఆనాడు సమాజంలో నెలకొన్న దురాచారాలపై గుర్రంజాషువా అనితర సాధ్యమైన తన పాండిత్యంతో తిరుగుబాటు బావుటా ఎగురవేస్తూ అగ్రవర్ణ భావజాల అణిచివేత ఎత్తుగడలను చిత్తుచేస్తూ సాహిత్యానికి సామాజిక గౌరవాన్ని తీసుకొచ్చిన కవి గుర్రం జాషువా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సాహిత్య అభిమానులు నాగన్న, సక్కిరి భాస్కర్, ఈరన్నగౌడ్, వెంకటేష్, తిక్కస్వామి, విశ్వనాథ్, భాస్కర్, మహేష్, లక్ష్మయ్య, రామంజి తదితరలు పాల్గొన్నారు. అంతకముందు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కవితలు వినిపించిన కవులకు సాహిత్య పుస్తకాలను బహుమతులుగా అందించారు.

ఘనంగా సర్దార్ భగత్‌సింగ్ జయంతి వేడుకలు

తుగ్గలి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్‌లో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి వినోద్, మండల అధ్యక్షులు చిరంజీవిల ఆద్వర్యంలో భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్‌టియు రాష్ట్ర నాయకులు సత్యనారాయణమూర్తి, సిపిఐ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు గురుదాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబీరసూల్, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్‌లు పాల్గొన్నారు. ముందుగా వారు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర్య భారతవని కోసం ఉరికంబాన్ని ముద్దాడిన వీరు అని నిత్యం రగిలే నిప్పు కనిక చైతన్య దీపిక షాహిద్ భగత్‌సింగ్ అని వారు కొనియాడారు. నన్ను చంపగలరేమో కానీ స్వాతంత్ర్య భారతాన్ని చూడాలనే నా ఆశయాన్ని మాత్రం చంపలేరని బ్రిటీష్ వారికి కంటిమీద కునుకు లేకుండా చేసి 23ఏళ్లకే దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు భగత్‌సింగ్ అని అభివర్ణించారు. భగత్‌సింగ్ పేరు వింటేనే భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందని ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం నేటి ప్రతి యువ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమలింగప్ప, సూరి, లాలప్ప, మధుప్రియ, నాగరాజు, మద్దిలేటి, వీరయ్య, సింహాద్రి, సుల్తాన్, మహేంద్ర, నగేష్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..!

హొళగుంద, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అన్నారు. సర్దార్ భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలు మండల పరిధిలోని ఇంగళదహాల్ గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఢిల్లీ వీధిలో ఎర్రకాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవకారుడు భగత్ సింగ్ అని ఆయన 23సం॥లకే దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారన్నారు. అలాంటి వ్యక్తిని మనం స్ఫూర్తిగా తీసుకుని సమసమాజ స్థాపనకై యువత, విద్యార్థి లోకం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ, మండల కార్యదర్శి సతీష్ కుమార్, నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కాకి గాదిలింగ, మండల ఉపాధ్యక్షుడు, సహాయ కార్యదర్శులు రాజేష్, మల్లి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ స్వామినాథన్ మృతికి సిపిఐ సంతాపం

దేవనకొండ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మృతికి సిపిఐ మండల సమితి తరుపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతుల కష్టాలకు, కారణాలు, రైతు ఆత్మహత్యల నివారణ, నీటి పారుదల, పండించిన పంటకు గిట్టుబాటు ధర, రుణసౌకర్యం, పంటల భీమా తదితర అంశాలపై లోతుగా దేశవ్యాప్తంగా అధ్యయనం చేయడానికి స్వామినాథన్ నేతృత్వంలో వేసిన కమీషన్ నివేదికను 2006 అక్టోబరు 4న గత యూపిఏ ప్రభుత్వానికి అందచేశారని అయినప్పటికీ ఇప్పటివరకు ఆ సిఫారసులు అమలుకు నోచుకోలేదని, ఆయన నివేదికలో వ్యవసాయ ఉత్పత్తుల కోసం రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50శాతం కలిపి ధర కల్పించాలని ఈ విధంగా చేస్తే రైతు నష్టపోడని ఆయన స్పష్టంగా చెప్పాడని అయినప్పటికీ పాలక ప్రభుత్వాలు అమలు చేయకుండ రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నాయని, ఇలాంటి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త మృతిచెందడం దేశానికే తీరనిలోటు అని ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

'రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు- ఎస్ఐ'

కొలిమిగుండ్ల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : రాత్రి సమయాల్లో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి వెల్లడించారు. మండలకేంద్రమైన కొలిమిగుండ్ల సమీపంలోని జమ్మలమడుగు క్రాస్, నెల్లూరు-ముంబై హైవేపై స్టాప్ .. వాష్ .. అండ్ గో .. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైవేలో వచ్చి పోయో వాహనదారులకు మంచి నీటిని ఇచ్చి, డ్రైవర్లు మొహం కడుక్కునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తెల్లవారు జామున 2గంటల నుండి 4గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అదగాహన కల్పిస్తున్నట్లు ఎస్ రమేష్‌రెడ్డి తెలిపారు.

పరిహారం ఇచ్చి రోడ్డు వేయండి సారూ..

ఇళ్లను కూలిస్తే తమ గతేమిటి : పరిహారం ఇవ్వకపోతే రోడ్డును వేయనివ్వం

ప్యాపిలి సెప్టెంబరు28(ప్రభాతవార్త): రోడ్ల నిర్మాణాలకు అవసరమైన భూములు సేకరించడం పరిపాటి. భూసేకరణకు నిర్ధారించిన పరిహారం అందించి రోడ్డు నిర్మాణాలు చేస్తారు. అంతే కాకుండ రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న భవనాలను, గృహాలకు కూడ నష్టపరిహారాన్ని అందిస్తారు. రోడ్డు వేయడం వల్ల నష్టపోయిన వారికి పరిహారం ఇస్తామని చెపుతున్న అధికారుల మాటలను ప్రజలు విశ్వసించడం లేదు. తమకు నష్ట పరిహారం ఇస్తేనే రోడ్డు వేయండి సారూ..తమ ఇళ్లను కూలిస్తే తమ గతేమిటి. పరిహారం ఇవ్వకపోతే రోడ్డును వేయనివ్వమని బూరుగుల గ్రామ ప్రజలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. రాచెర్ల నుండి వయా బూరుగుల గ్రామం మీదుగా కోన వరకు డబల్‌రోడ్డును 34.8కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్నారు. బూరుగుల గ్రామంలో రోడ్డు వేయడానికి అడ్డుగా ఉన్న ఇళ్ళను తోలగించాలని, ఇళ్లను కోల్పోయిన వారికి నష్టపరిహారం అందిస్తామని అధికారులు ప్రజలకు హామీలు ఇస్తున్నారు. అయితే ప్రజలు మాత్రం ముందుగా తమ ఇళ్లకు నష్టపరిహాం ఇవ్వాలని లేకపోతే పనులను వేయనివ్వమని, ఇళ్లను కూల్చి పరిహారం ఇవ్వకపోతే తమ గతేమిటని అధికారులను నిలదీస్తున్నారు. అప్పులు చేసి గృహాలను నిర్మించుకున్నామని, రోడ్డు నిర్మాణం వల్ల 70 కుటుంబాలు రోడ్డున పడతాయని, గృహాలను తోలగించిన తరువాత పరిహారం ఇవ్వకపోతే తమ పరిస్థితి ఏమిటని బాధితులు నిలదీస్తున్నారు. మాకు ఉత్తమాటలు వద్దని, లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పరిహారం ఇవ్వకపోతే కోర్టును ఆశయిస్తామని ప్రజలు చెపుతున్నారు. ఇళ్లను కోల్పోతున్న బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వకుండ పనులు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. ముందుగా బాధితులకు అధికారులు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చిన తరువాతనే రోడ్డును నిర్మించాలని గ్రామ ప్రజలు కోరారు.

ఘనంగా మిలాదున్ నబీ వేడుకలు

పత్తికొండ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : పట్టణంలో గురువారం మిలాదున్ నబీ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. పాతపేటలోని అహిలేసుని జామియా మసీద్ వద్ద నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ముస్లింలు అధిక సంఖ్య లో పాల్గొని శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అల్లాహు అక్బర్ నినాదాలతో పట్టణ పురవీధులు హోరెత్తాయి. ఈ ర్యాలీలో ముస్తిం మత పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మతపెద్దలు బొకారి, హ్యాపీ హోం ఇబ్రహీం, మీరా హుస్సేన్, మహమ్మద్ భాష, ఖలీల్ భాషా పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి

బేతంచెర్ల, సెప్టెంబర్28, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత సమరశీల పోరాటాలకు సిద్ధంకావాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగా బేతంచెర్ల, ఆర్ఎస్ రంగాపురం సీపీఐ కార్యాలయాల్లో భగత్‌సింగ్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా సంఘాలు, సీపీఐ నాయకులు మాట్లాడుతూ నాటి పరిస్థితులను బట్టి భగత్‌సింగ్ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగానికి సైతం వెనుకాడలేదని ఆయన స్ఫూర్తితో నేటి పాలకుల కారణంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగ, పేదరిక, పెత్తందారి వ్యవస్థల నుండి విముక్తి పొందేందుకు సమరశీల పోరాటాలకు భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్య క్షులు ఉదయ్‌కుమార్, సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు భాస్కర్, ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు శ్రీకర్, ప్రదీప్, కిరణ్, యల్ల కృష్ణ, దిలీప్, హరి, మధు తదితరులు ఉన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః ప్రశాంతంగా జీవనాన్ని కొనసాగిస్తున్న ప్రజలకు అటంకం కలిగిస్తే చర్యలు తీవ్రతరంగా ఉంటాయని డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం భారీ శబ్దాలు చేసేలా సైలెన్సర్లు మార్చి కాలుష్యానికి కారణం అవుతుందన్న సైలెన్సర్లను ధ్వంసం చేశారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారని తెలిపారు. ఇప్పటికే కొన్ని బులెట్ వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. బుల్లెట్ వాహనాల శబ్దం వల్ల వయసుపైబడిన వారు హార్ట్‌పేషేంట్లు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అధిక శబ్దాలు కలిగి వాహనాలు నడిపే వారు సైలెన్సర్లను మార్చుకోవాలని తెలిపారు. ఒకవేళ మార్చుకోకపోగా వాహనాలు యధావిధిగా శబ్దం కలిగించి నడిపితే ఎంవి యాక్టు ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సుల, డాక్టర్ల విషయంపై విచారణ చేపట్టిన కమిటి

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: ప్రభుత్వాసుపత్రిలో అర్ధరాత్రి జరిగిన సంఘటనకు సంబంధించి స్టాఫ్ నర్సుల, మెడికోస్ విషయంపై ప్రభుత్వ సర్వజన వైద్యశాల అధికారి డా.వి వెంకటరంగారెడ్డి కమిటీని వేశారు. కమిటీ మెంబర్లుగా డా.వెంకటతులశమ్మ గ్రేడ్-నర్సింగ్ సూపరింటెండెంట్, డా.నాగేశ్వర్‌రావు ప్రొఫెసర్ అఫ్ హెచ్‌వోడి, డా.లక్ష్మీబాయి ప్రొఫెసర్ అఫ్‌మెడిషిన్ ముగ్గురు డాక్టర్లతో కమిటీని నియమించారు. విచారణ ప్రారంభించిన కమిటీ నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందన్నారు. జరిగిన సంఘటనలో ఆరోజు ఏవరైతే డ్యూటిలో ఉన్నప్రతిఒక్కరిని విచారణ చేసి రాతపూర్వకంగా వాయిస్ పరంగా విచారించినట్లు తెలుస్తోంది. విచారణలో ఎక్కడ పొరపాటు జరిగింది. ఏమి జరిగింది అనే విషయాన్ని నిర్ధారించిన అనంతరం అదేవిషయాన్ని అసుపత్రి సూపరింటెండెంట్ డా.వి రంగారెడ్డికి సమర్పించిన తరువాత ఎటువంటి నిర్ణయం తీసుకునేది తెలియజేయడం జరుగుతుందని, ఈ విచారణలో న్యాయం జరుగుతుందని డా.వెంకటరంగారెడ్డి తెలిపారు.

మిరపలో బొబ్బెర తెగులుకు నివారణ చర్యలు చేపట్టాలి

భవ్యశ్రీ హంతకులను కఠినంగా శిక్షించాలి

ఆదోని,సెప్టెంబరు 28,ప్రభాతవార్త : భవ్యశ్రీ హంతకులను కఠినంగా శిక్షించాలని ఆదోని జనసేన మండల నాయకులు చౌడప్ప గారి పులిరాజు డిమాండ్ చేశారు. జనసేన నియోజకవర్గ ఇంచార్ జ్ మల్లప్ప ఆదేశాల మేరకు గురువారం జనసేన మండల నాయకులు చౌడప్ప గారి పులిరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెనమలూరు మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన భవ్యశ్రీ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుందని అదే గ్రామానికి చెందిన కొంతమంది యువకులు భవ్యశ్రీని అత్యాచారం చేసి బావిలో పడేశారన్నారు. అయితే ఇంతవరకు మహిళా కమీషనర్ వాసిరెడ్డి పద్మ స్పందించకపోవడం చాలా సిగ్గుచేటు,దుర్మార్గమైన చర్య అన్నారు. అలాగే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఇంతవరకు స్పందించకపోవడం చాలా భాదాకరమన్నారు. మంత్రి రోజా ప్రెస్‌మీట్‌లో ప్రతిపక్షాలపై బురదచల్లడం కాకుండ భవ్యశ్రీ కుటుంబానికి ఎందుకు ఇంతవరకు అండగా నిలబడలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే భవ్యశ్రీని ఎవరైతే అత్యాచారం చేశారో వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు జనసేన పార్టీ అండగా నిలబడుతుందని పేర్కొన్నారు.

ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అరెస్టు....బెయిల్

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః ఐ టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ముల్లా ఖాజవుశేన్‌ను గురువారం అరెస్టు చేసి బెయిల్‌పై విడుదల చేసినట్లు నంద్యాల టూటౌన్ సిఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. హైకోర్టు జడ్జీ హిమ బిందుపై కరుడు గట్టిన వైసీపీ కోవర్టు జడ్జీ అని టిడిపి సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. జడ్జిపై అసభ్యకరంగా పోస్టుపెట్టడం ఆమె న్యాయవాది పదవిని అవమానపరిచే విధంగా వ్యవహారిం చారు. ఈనేరంపై కేసున మోదు చేసుకొని అరెస్టుచేయడం తో పాటు సొంత పూజికత్తుతో స్టేషన్ బెయిల్ మంజూరు చేసినట్లు సిఐ తెలిపారు.

నేడు ఎంపిడిఓ ఆఫీసులో స్పందన కార్యక్రమం

నంద్యాల విద్య, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఇచ్చిన అదేశాల మేరకు ప్రతి బుధ, శుక్రవారాల్లో మండలస్థాయిలో స్పందన కార్యక్రమాలు నిర్వహించాలని ఇచ్చిన అదేశాల మేరకు నేడు నంద్యాల ఎంపిడిఓ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుగుణ శ్రీ తెలిపారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు నంద్యాలమండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి హాజరయి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడే స్పందన కార్య క్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్యాపిలి సెప్టెంబరు28 ప్రభాతవార్త : మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం బైక్ అదుపు తప్పి డివైడర్‌ను డీకోన్న ప్రమాదంలో డోన్ మండలంలని మల్కాపురం గ్రామా నికి చెందిన బోయసున్నం వెంకటేష్(40) అనే వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతపురం జిల్లాలోని ధర్మవరంలో పాలిష్ కట్టర్‌గా పని చేసి మాలపున్నమి కోసం సోంత గ్రామానికి వెళ్ళుతుండగా పోతుదొడ్డి వద్ద బైక్ అదుపుతప్పి డివైడర్‌ను డీకోన్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో అక్కడికక్కడే వెంకటేష్ మృతి చెందారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తేనేటిగల దాడిలో ఒకరు మృతి

ఇద్దరికి గాయాలు..బాలుని పరిస్థితి విషమం

ప్యాపిలి సెప్టెంబు28(ప్రభాతవార్త): మండల పరిధిలోని పిఆర్.పల్లె గ్రామంలో గురువారం జరిగిన తేనేటిగల దాడిలో గ్రామానికి చెందిన ఫక్రుభీ(64) అనే వృద్దురాలు మృతి చెందగా ఆరు సంవత్సరాలు బాలుడు షబ్బీర్‌బాష, మహబూబ్‌బాషలు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామంలోని పోలం వద్ద చెట్టు కింద కూర్చుని ఉండగా ఒక్కసారిగా తేనేటిగలు దాడి చేశాయని, దాడిలో తీవ్రంగా గాయపడిన ఫక్రుభీని డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అదే విధంగా గాయపడిన బాలుడు షబ్బీర్‌బాష డోన్ పట్టణంలోని ఒక ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నారు.

ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్28,ప్రభాతవార్త: మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని ముస్లిం సోదరులకు మరియు సోదరీమణులకు గురువారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే అల్లామ మౌలానా హాఫీజ్ వ ఖ్వారీ సయ్యద్ అబ్దుల్లా అబ్దాల్ హసని వల్ హుసైని అల్‌ఖాద్రీ సాహెబ్ వారి సజ్జాద నషీన్,ఖాన్ ఖా ఎ ఝుండేవాలె సాహెబ్ వారి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ మేరకు ఝుండేవాల్ సాహెబ్‌లకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పూలమాలలువేసి ఘనంగా సత్కరించారు.అనంతరం వారు నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,నుసి విష్ణువర్ధన్‌రెడ్డి,ఆసిఫ్,యనకండ్ల ఖాదర్ లతో పాటు పలువురు ముస్లిం మైనార్టీ సోదరులు,మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మనస్సున్న మారాజు జగనన్న : పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి,సెప్టెంబర్8,ప్రభాతవార్త : మనస్సున్న మారాజు జగనన్న అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి ఆర్‌బికె1లో గురువారం మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష అధ్యక్షతన రైతులకు రాయితీపై శనగలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వెల్దుర్తికి చేరుకున్నారు.ఆమెకు పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్,ఏఓ అక్బర్‌బాష,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,మండల వ్యవసాయదారుల సలహా సంఘం అధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,ఆర్‌బికె సిబ్బంది పూలబోకెలు అందించి,రైతు కండువా వేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోద

రులకు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే మిలాదున్నబి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.జగనన్న ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమన్నారు.రైతు కంట కన్నీరు జగనన్న చూడలేరన్నారు .రైతుల కష్టాలు తెలుసు కాబట్టే పత్తికొండ నియోజకవర్గంలో ఇటీవల హంద్రీనీవా కాలువ నుంచి 77 చెరువులకు నీళ్లు మళ్లించే మహత్తర కార్యక్రమాన్ని సిఎం జగనన్న ప్రారంభించారన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా రైతులకు శనగలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్‌బికె సిబ్బంది ఎమ్మెల్యే శ్రీదేవికి,గ్రామసర్పంచ్ శైలజకు శాలువ, పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్,ఏఓ అక్బర్ బాష, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, మండల వ్యవసాయ దారుల సలహా సంఘం అధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వర రెడ్డి, బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డి, గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, గ్రామపంచాయతీ ఇఓ నాగేశ్వ రరావు,ఆర్‌బికె సిబ్బంది, వైకాపా నాయకులు సూదేపల్లి శరభారెడ్డి,మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి,నార్లాపురం సర్పంచ్ కోటిరెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి, వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్,బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి,మాలిక్‌బాష,దేవరాజు పాల్గొన్నారు.

టీడీపీ సర్పంచ్‌లు,ఎంపిటిసిల రిలే నిరాహార దీక్ష

- దీక్షల్లో పాల్గొన్న వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ

జనార్ధన్‌రెడ్డి,బాజీ చౌదరిల సంఘీభావం

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన టీడీపీకి చెందిన సర్పంచ్‌లు,ఎంపిటిసిల ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు.ఈ దీక్షల్లో పాల్గొన్న సర్పంచ్‌లు,ఎంపిటిసిలకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరిలతోపాటు టీడీపీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్ ఉసేన్,యనకండ్ల ఖాదర్‌లు వారికి పూలమాలలువేసి మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుకు ఎటువంటి ముందస్తు నోటీసులు అందజేయకుండా అలాగే ఎఫ్ఐఆర్‌లో తన పేరు లేకపోయినప్పటికి అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా దారుణమన్నారు.ఆయన 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడం జరిగిందన్నారు.నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఈ వైసీపీ నాయకులు ఇలాంటి దుశ్చర్యాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అఖండ మెజార్టీతో గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమన్నారు. ఈ దీక్షలో పాల్గొన్న నాయకులకు పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, ఖాసీంబాబు,రాయలసీమ సలాం,టంగుటూరి శీనయ్య తదితరులు వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో రామాపురం ఎస్.రామకృష్ణారెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,పొట్టిపాడు సుబ్బారెడ్డి,ఎర్రగుడి భాస్కర్‌రెడ్డి,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఈనెల 30వతేది జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలు

ఆత్మకూరు సెప్టెంబర్ 28,ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల ఆరోగ్య జాగ్రత్తలపై ప్రతి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్రింద సర్వేలు కొనసాగించడం జరిగిందని బైర్లూటి ప్రాధామిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపాల్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్య జా గ్రత్తలపై సర్వేలు కొనసాగించారు. ఈ సంద ర్భంగా ప్రభాత వార్తతో ప్రత్యేకించి మాట్లాడుతూ ప్రాధామిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 7సచివా లయాలలో మొదటగా వెంకటాపురం గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే 100శాతం పూర్తి చేయడం జరిగిందని వివరించారు. ఈనెల 30వతేదిన గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం ఏర్పాటు చేయడం జరిగి ందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఆరోగ్యశాఖ కమిటి అధికారులు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని తెలియజే శారు. గ్రామంలో 600ల మందికి వైద్య ఆరో గ్య జాగ్రత్తలపై టోకనులు ఇవ్వడం జరిగింద న్నారు. ఆనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సర్వే లో తీవ్ర ఆనారోగ్యంతో బాధపడుతున్న వారికి మౌళిక వైద్యసేవలు అందించే విదంగా చొరవ తీసుకుంటామని తెలిపారు. బిపి, షుగర్, రక్త నమున పరీక్షలు, విష జ్వరాలపై సర్వేలు కొన సాగించారని తెలిపారు. త్వరలోనే మరో 3 గ్రా మాలలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలను సిబ్బందిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశంను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకుముందుకు రావాలని తెలిపారు.

చోరీ చేయడానికి వెళ్లి విద్యుత్ షాక్‌తో దొంగ మృతి

కోవెలకుంట్ల,సెప్టెంబరు 28,ప్రభాతవార్త : మండల కేంద్రమైన సంజామల్లో వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న మినరల్ వాటరు ప్లాంటులో చోరీ చేయడానికి వెళ్లి అక్కడ విద్యుత్ షాక్‌తో నాగేంద్ర(32) దొంగ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన సమాచారము మేరకు 27వ తేది అర్ధరాత్రి సంజామల గ్రామం వెలుపల ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం పక్కలో ఉన్న మినరల్ వాటరు ప్లాంటులో కాపరు వయర్ దొంగిలించేందుకు నాగేంద్ర అనే కరెంటు తీగల దొంగ ప్లాంటులోకి చొరబడ్డారు అయితే అక్కడ విద్యుత్ షాక్ కొట్టడముతో అక్కడిక్కడే మృతి చెందాడని చెప్పారు.అతని స్వగ్రామంలో అవుకు మండలంలోని ఓబుళాపురము తండ్రి కంబగిరి నిత్యం దొంగతనాలు చేస్తుజీవించేవాడని చెప్పాడు ఇతనిక ప్రకాశంజిల్లాలోని బేస్తారుపేట,కంభం, నంద్యాలజిల్లాలోని అత్మకూరు, రేవనూరు బేతంచెర్ల మరిము అవుకు పోలీసు స్టేషన్‌ల్లో ఇప్పటికే 7 కేసులు నమోదు అయ్యాయని చెప్పారు.

కడుపునొప్పి తాళలేక పురుగులమందు తాగిన యువకుడు మృతి

గడివేముల, సెప్టెంబర్28, ప్రభాతవార్త ; కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ కోలుకోలేక యువకుడు మృతిచెందిన ఘటన గురువారంనాడు గడివేముల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు... మండలకేంద్రమైన గడివేములకు చెందిన పెసల మహేష్‌బాబు(20) గత ఐదు సంవత్సరాల నుంచి కడుపునొప్పితో బాదపడేవాడని, ఈనెల 26వ తేదీన మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో కడుపునొప్పి రావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పంటలకు పిచికారి చేసే పురుగుల మందు తాగి అపస్మార స్థితిలోకి చేరుకోగా, గమనించిన కుటుంబ సభ్యులు ఆ యువకుడిని నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గురువారం ఉదయం 5;48 గంటల సమయంలో చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందాడని తల్లి పెసల భాగ్యమ్మ తెలిపారు. తల్లి ఇచ్చిన ఎఫర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

పల్లె సీమలు దేశానికి పట్టుకొమ్మలు - యంయల్ఎ కాటసాని

వల్లంపాడు(కోవెలకుంట్ల),సెప్టెంబరు 28,ప్రభాతవార్త : దేశము .రాష్ట్ర అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే పల్లె సీమలు బాగుండాలని అవి దేశానికి పట్టుకొమ్మలాంటివని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. గురువారము నియోజక వర్గంలోని వల్లంపాడు గ్రామంలో రూ 60లక్షలతో నిర్మించిన పలు అబివృద్ధి పనులకు అయన ప్రారంభోత్సవము చేశారు ఈసందర్భముగా అయన మాటాఙ్లడుతూ మా ప్రభుత్వం సంక్షేమంతో పాటు పలు అబివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నదని చెప్పారు.జగనన్న పాలనలో ప్రజుల సుబిక్షంగా ఉన్నారని చెప్పారు. అన్ని వర్గాల వారు జగన్‌నే కోరుకుంటున్నారని చెప్పారు. ముఖ్యంగ ఇంతవరము ఏ రాష్ట్రంలో ప్రవేషపెట్టని సంక్షేమ పలాలు ఇక్కడ అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమమలో మండల పార్టి అద్యక్షులు బినాగార్జునరెడ్డి చిన్నకొపెర్ల సర్పంచు మోహన్‌రెడ్డి రఘునాదరెడ్డి,చిక్కేపల్లె ప్రసాదరెడ్డి గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మునుపెన్నడు లేనివిధంగా అభివృద్ధి చేస్తా : టీజి భరత్

కర్నూలు నూ యిసిటి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : మునుపెన్నడు లేనివిధంగా కర్నూలును అభివృద్ధి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. నగరంలోని 3వ వార్డులోని సాగమండిలో ఆయన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. టిడిపి మిని మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందించి టిడిపి ప్రభుత్వం వస్తే ప్రజలకు అందే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. టిడిపి గెలిస్తేనే ప్రజలకు మంచి పాలన అందిస్తుందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై అన్యూహారీతిలో మద్దతు లభిస్తుందన్నారు. ప్రజలు ఆలోచించి ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జీ నాగ వీరాంజనేయులు, ఉమామహేశ్వరీ, చంద్రకాంత, నాగరాజు, విజయ్, గౌస్, నరేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

దొడ్డిమేకలలో వైసిపి వర్గ విభేదాలు

పెద్దకడుబూరు రూరల్,సెప్టెంబరు 28, ప్రభాతవార్త : పెద్దకడుబూరు మండలంలోని దొడ్డిమేకల గ్రామంలో వైసిపిలో వర్గవిభేదాలు బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే దొడ్డిమేకల గ్రామంలో చంద్రశేఖర్ ఆచారి సర్పంచ్‌గా ఉన్నారు. అదే గ్రామంలో ఉన్న వైసిపి నాయకులు గజేంద్రరెడ్డికి సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారిలకు మద్య విభేధాలు తారాస్థాయికి చేరాయి. అయితే సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి నామినేషన్ వేసిన తర్వాత గ్రామంలో ప్రజలందరు ఆయనను గెలిపించాలని కొంతమంది టిడిపి నాయకులు కూడా మద్దతు పలికి సర్పంచ్‌గా అత్యధిక మెజార్టీతో గెలిపించారు. అయితే గ్రామంలో ఉన్న వైసిపి నాయకుడు గజేంద్రరెడ్డితో విభేధాలు రోజురోజుకు పెరిగిపోయాయి. సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి గ్రామ అభివృద్ధి కోసం సుమారుగా రూ.30లక్షలు అభివృద్ధి పనులకు ఖర్చుచేయడం జరిగింది. అయితే ఇప్పటివరకు వైసిపి ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా ఇవ్వకపోయినా కూడా ఆయన తన సొంత నిధులతో ఇంకా గ్రామంలో అభివృద్ధి పనులు చేయాలనే ఉద్దేశ్యంతో మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి దొడ్డిమేకల గ్రామ సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించడం జరిగింది. అయితే గ్రామంలో ఉన్న వైసిపి నాయకుడు గజేంద్రరెడ్డి సర్పంచ్ దగ్గరికి ఏదైన సమస్య వెళితే దానిని అడ్డుకుంటున్నారని అలాగే ఈ మద్యకాలంలో ఆయన గ్రామంలో ఫర్టిలైజర్ దుకాణం పెట్టడం జరిగిందని ప్రజల మద్య విభేధాలున్నాయని మీకు ఏదైన సమస్య వస్తే నా దగ్గరికి రావాలని గజేంద్రరెడ్డి ప్రజలకు చెప్పడం జరుగుతుందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. అయినా కూడా సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి ఎవరి దగ్గరికైనా వెళ్లండి నాకు ఏం కావాలి ప్రజల సంతోషం కావాలనేది ముఖ్యం అని సర్పంచ్ చంద్రశేఖర్ ప్రజల వద్ద అంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే కొన్ని విషయాల్లో వైసిపి నాయకుడు గజేంద్రరెడ్డి అడ్డుకుంటున్నాడని ఆయనకు మంత్రాలయం నియోజకవర్గ వైసిపి యువనేత ప్రదీప్ రెడ్డి అండ ఉందని అందుకే గ్రామంలో ఆయన పెత్తందారిలా వ్యవహరిస్తున్నాడని ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. అయితే ఈ ఇరువురి వైసిపి వర్గ విభేదాలు మండల అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ పురుషోత్తంరెడ్డి దగ్గరికి చేరింది. ఇరువురిని పంచాయతీకి పిలవడం జరిగిం

దని అయినా కూడా గజేంద్రరెడ్డి వినిపించుకోవడం లేదని గ్రామంలో ఉన్న నాయకులు తెలియజేస్తున్నారు. అలాగే వీరి ఇరువురి మద్య విభేధాలు మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దృష్టికి వెళ్లిందని ఆయన ఒకసారి ఇద్దరిని పిలిపించుకుని మాట్లాడతానని మండలంలో ఉన్న నాయకులకి తెలియజేసినట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ ఇలాగే దొడ్డిమేకల గ్రామంలో వర్గ విభేదాలు పెంచుకుంటూ పోతే రాబోయే ఎన్నికల్లో వైసిపికి చావుదెబ్బ తప్పదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

పట్టపగలే దొంగల భీభత్సం

కర్నూలు రూరల్,సెప్టెంబరు 28,ప్రభాతవార్త : మండలంలోని దిగువపాడు గ్రామంలో మంగళవారం మార్వాని కాలనీలో కిరాణ షాపులో పట్టపగలే దొంగలు పడి భీభత్సం సృష్టించారు. భాదితుడు తెలిపిన వివరాలు మేరకు స్థానికంగా కిరాణ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న కురువ మద్దిలేటి కిరాణ షాపులో దాదాపు రూ.1లక్ష 30వేలు నగదు,రూ.1లక్ష20 వేలు విలువ చేసే బంగారు ఆభరణాలు, నాలుగు జతల చెవి కమ్మలు,మాటీలు,ఒక ఉంగరం చోరికి గురైనట్లు తెలిపారు. మంగళవారం రోజు కురువ మద్దిలేటి అతని వ్యవసాయ పొలంలో పనులు నిమిత్తం పొలానికి వెళ్లగా ఇదే అదునుగా భావించిన దొంగలు కురువ మద్దిలేటి అంగడికి సంబంధించిన తలుపులను ఓపెన్ చేసి ఆయన ఇంట్లోకి ప్రవేశించి దుకాణంలో ఉన్న నగదు,పెట్టెలో ఉన్న నగదు,బంగారుతో పాటు కిరాణ సరుకులు బియ్యం,నూనె,చక్కెర,బ్యాళ్లు,సుబ్బులు దొంగలించినట్లు వాపోయారు. ఈ విషయమై కర్నూలు తాలుక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు భాదితుడు తెలిపారు. కర్నూలు తాలుక పోలీసులు స్పందించి దొంగలను గుర్తించి తనకు న్యాయం చేయాలని భాదితుడు కిరాణ వ్యాపారి కురువ మద్దిలేటి కోరారు.

మిలాద్ ఉన్ నబీలో భాగంగా ర్యాలీ నిర్వహించిన ముస్లిం సోదరులు

- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెలే య కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,సెప్టెంబర్28,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని ఝుండేవాల్ సాహెబ్ దర్గా ముస్లిం మత గురువు ఝుండేవాలె సాహెబ్ సయ్యద్ అబ్దుల్ ఉసేన్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణ ముస్లిం సోదరులు పెద్దఎత్తున జస్నే మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.బనగానపల్లె ఎమ్మెలే య కాటసాని రామిరెడ్డి ముస్లిం మతగురువు సయ్యద్ అబ్దాల్ సాహెబ్‌ను పూలమాలతో సత్కరించి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ర్యాలీలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఇస్లాం మత చివరి దైవదూత అయిన మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ప్రపం